ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 26.01.2026 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక దళాల కవాతు అందరిని ఆకట్టుకున్నాయి.

2. వికసిత్ భారత్ నిర్మాణంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.

3. తెలుగు రాష్ట్రాల్లో పద్మ పురస్కారాలకు ఎంపికైన వారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు.

4. రానున్న మున్సిపాలిటి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కొత్తగూడెంలో బొగ్గు గని కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

**ఢిల్లీ**

దేశ రాజధాని ఢిల్లీలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక దళాల కవాతు ఆకట్టుకునేలా సాగింది. సైనిక దళాల విన్యాసాలు అందరినీ ఆకర్షించాయి. అశ్వికదళం తొలిసారి ఈ పరేడ్‌లో పాల్గొంది. దేశ అభివృద్ధి ప్రస్థానం , సాంస్కృతిక వైవిధ్యం, సైనిక బలం, ఆపరేషన్ సిందూర్‌లో వాడిన ప్రధాన ఆయుధ వ్యవస్థలు వంటివి ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ

వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా , ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ , ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు , ఇతర ప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలను వీక్షించేందుకు వేలాది మంది విచ్చేశారు.

డెస్క్

**గవర్నర్**

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగ గవర్నర్ మాట్లాడుతూ. .. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌తో రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా మార్చడమే లక్ష్యమని ప్రకటించారు. ప్రజా ప్రభుత్వ హయాంలో గ్రూప్స్ , పోలీస్ ఉద్యోగాల భర్తీని విజయవంతంగా పూర్తి చేశామని , యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ ద్వారా యువతకు ఉపాధి నైపుణ్యాలు అందిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ రంగంలో భూభారతి యాప్, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ , మహిళా సాధికారత కోసం మహాలక్ష్మి పథకం వంటి సంస్కరణలను ఆయన వివరించారు. ఉస్మానియా హాస్పిటల్ పునర్నిర్మాణం , మేడారం అభివృద్ధి, వరంగల్ ఎయిర్‌పోర్ట్‌పై ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టిందని వెల్లడించారు. శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేదని , వికసిత్ భారత్ నిర్మాణంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు.

**BYTE … GOVERNOR**

ఈ వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పిటిసి, హైదరాబాద్

**కార్యాలయాలు**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ హైకోర్టు ఆవణలో జరిగిన వేడుకల్లో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. హైదరాబాద్ లోని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ , కార్యాలయంలో ఈ ఉదయం చైర్‌పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సికింద్రాబాద్ లోని దక్షిణ మధ్యరైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగిన ఉత్సవాల్లో జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ పతాకావిష్కరణ చేశారు.

డెస్క్

**పార్టీలు**

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జాతీయ పతాకం ఆవిష్కరించారు. భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు జాతీయ జెండా ఎగురవేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు తారక రామారావు జెండావిష్కరణ చేశారు.

జీఎస్

**రేవంత్ - పద్మ**

తెలుగు రాష్ట్రాల నుంచి పద్మ పురస్కారాలకు ఎంపికైన వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు నోరి దత్తాత్రేయుడుకు పద్మ భూషణ్ , సైన్స్ అండ్ టెక్నాలజీ రంగం నుంచి గడ్డమణుగు చంద్రమౌళి , కృష్ణమూర్తి బాలసుబ్రహ్మణ్యన్, కుమారస్వామి తంగరాజ్ , వైద్య రంగంలో గూడూరు వెంకట్ రావు, పాల్కొండ విజయానంద్ రెడ్డి , పశుసంవర్థక రంగంలో మామిడి రామా రెడ్డి , విద్యా-సాహిత్య రంగాల నుంచి మామిడాల జగదీశ్ కుమార్ , వెంపటి శశి శేఖర్ , వెంపటి కుటుంబ శాస్త్రి, కళా రంగం నుంచి దీపికా రెడ్డి , మురళీ మోహన్, రాజేంద్ర ప్రసాద్, గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ లకు పద్మ శ్రీ పురస్కారాలు రావడంపై ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఆయా

రంగాల్లో వారు చూపిన అంకితభావం, సేవలతోనే ప్రతిష్టాత్మక పురస్కారాలకు ఎంపికయ్యారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

డెస్క్

**కిషన్ రెడ్డి**

తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో సింగరేణి గని కార్మికులు బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కేంద్ర బొగ్గు , గనుల శాఖామంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. కొత్తగూడెంలోని కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్ప సభకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సింగరేణికి 35 వేల కోట్ల రూపాయలు అప్పులు ఉంటే , కాంగ్రెస్ వచ్చాక ఆ భారం 51 వేల కోట్ల రూపాయలకు చేరిందన్నారు. సింగరేణిలో పరిణామాలకు రెండు పార్టీలు కారణమన్నారు.

డెస్క్

**గణతంత్ర దినోత్సవ వేడుకలు - జిల్లాలు**

ఈరోజు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పలు జిల్లాల్లో ఘనంగా నిర్వహించారు. ఆయా జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లు పతాకావిష్కరణ చేసి భారత రాజ్యాంగం గొప్పదనం గురించి చెబుతూ దానిని గౌరవించాల్సిన ఆవశ్యకతను వివరించారు. కరీంనగర్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలెక్టర్ గరీమా అగర్వాల్, వనపర్తిలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో మనూ చౌదరి, యాదాద్రీ భువనగిరి జిల్లాల్లో కలెక్టర్ హనుమంతరావు, పెద్దపల్లి జిల్లాలో కలెక్టర్ కోయ శ్రీహర్ష, సంగారెడ్డి జిల్లాలో కలెక్టర్ పి. ప్రావీణ్య జెండా ఆవిష్కరణలు చేశారు. అలాగే ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఆసిఫాబాద్ జిల్లాలో కలెక్టర్ హరిత, ఖమ్మం జిల్లాలో కలెక్టర్ అనుదీప్, జనగామ జిల్లాలో కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమారదీపక్, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, భద్రాద్రీ కొత్తగూడెం జిల్లాలో జితేష్ వి పాటిల్, వికారాబాద్ జిల్లాలో కలెక్టర్ ప్రతీక్ జైన్, మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,

నాగర్ కర్నూల్ జిల్లాలో కలెక్టర్ బదావత్ సంతోష్, మహబూబ్ నగర్ జిల్లాలో కలెక్టర్ విజయేంద్ర బోయి, నిర్మల్ జిల్లాలో కలెక్టర్ అభిలాష అభినవ్, సూర్యాపేట జిల్లాలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు.

పిటిసిలు

**జూపల్లి**

స్వాతంత్ర్య సమరయోధులు , రాజ్యాంగ నిర్మాతల వంటి మహానుభావుల త్యాగాలు , విశేష కృషి ఫలితంగానే మనం స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నామని పర్యాటక మంత్రి జూపల్లి క్రుష్ణారావు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ లో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ... వారి అడుగుజాడల్లో నడిచినప్పుడే వారికి అర్పించే నిజమైన నివాళి అవుతుందని స్పష్టం చేశారు.

బైట్ – జూపల్లి కృష్ణారావు

పిటిసి, నాగర్ కర్నూల్

**వివేక్ వెంకటస్వామి**

భారత రాజ్యాంగం ప్రజలందరికీ సమాన హక్కులు , స్వేచ్ఛలు కల్పించిందని , ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ , దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా చెన్నూరులో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ..

బైట్ - వెంకటస్వామి

పిటిసి, మంచిర్యాల

**అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

భారత రాజ్యాంగ ఫలాలు అందరికీ చేరాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్ల, ధర్మపురిలో మంత్రి జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ...

బైట్ ... అడ్లూరి లక్ష్మణ్ కుమార్

పిటిసి, జగిత్యాల

**పొన్నం**

రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి , ప్రజాస్వామ్యాన్ని, మానవ హక్కులను కాపాడుకోవడానికి అందరూ పునరంకితం కావాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో మంత్రి జాతీయ జెండా ఎగురవేశారు.

పిటిసి, సిద్దిపేట

**AIR FLAG**

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కేంద్రం క్లస్టర్ హెడ్ డీడీజీ హరిసింగ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇది స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకునే సందర్భం అన్నారు. భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగం అధిపతి ఎం.ఎస్.మహేష్, ప్రోగ్రాం హెడ్ రమేష్ సుంకసారి తో సహా సిబ్బంది పాల్గొన్నారు.

జీఎస్

**పోచారం**

స్వతంత్ర భారతదేశ ప్రయాణానికి దిక్సూచి అయిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు.

పిటిసి, కామారెడ్డి